కమ్యూనిస్టు గుమ్మడి నర్సయ్య ఆదర్శం

- ఎమ్మెల్సీ, సీపీఐ, సీపీఎం నాయకులు

సమావేశంలో మాట్లాడుతున్న మాజీఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య

నాగర్‌కర్నూల్, ఏప్రిల్ 5 : కమ్యూనిస్టు యోధుడు ఇల్లెందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య రాజకీయ ప్రస్థానం ఆ యన త్యాగం పోరాటం నిరాడంబరత, చిత్తశుద్ధి ప్రజలతోనే నేటికీ జీవితం కొనసాగిస్తున్న స్ఫూర్తి ఆదర్శనీయమని శాసన మండలి సభ్యుడు దామోదర్‌రెడ్డి అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో సీఎన్‌ఆర్ విద్యాసంస్థల ఆధ్వర్యంలో చింతలపల్లి నిర్మలాదేవి నారాయణరావు జీవన సాఫల్య పుర స్కారాన్ని గుమ్మడినర్సయ్యకు ఎమ్మెల్సీ దామోదర్‌రెడ్డి, సీపీఐ, సీపీఎం నాయకులు, భాస్కర్‌రావు దంపతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగానర్సయ్యను శాలువాతో సత్కరించి మెమోంటో, రూ.25వేల నగదును సన్మానపత్రాన్ని అందజేశారు. చింతలపల్లి భాస్కర్‌రావు అధ్యక్షతన నిర్వహించిన సభలో ఎమ్మెల్సీ మాట్లాడుతూ కమ్యూనిస్టుగా ఆయన జీవితం అంకితం చేశాడన్నారు.

అవార్డు గ్రహీత గుమ్మడి నర్సయ్య మాట్లాడుతూ జిల్లాలో నా సేవల్ని నా జీవితాన్ని గుర్తించి సీఎన్ ఆర్ విద్యా సంస్థల తరపున అవార్డు ఇవ్వడం గర్వకారణమన్నారు. తన జీవితాంతం కమ్యూనిస్టు పార్టీలోనే ఉంటూ ఇల్లెందు ప్రజల గొంతుకగా ని స్వార్థ సేవ చేస్తానన్నారు. కార్యక్రమంలో సీపీఐ నాయకులు బాల్‌నర్సింహా, ఆనంద్, సీపీఎం నాయకులు పర్వతాలు, శ్రీనివాస్, గీత, పద్మ, గుమ్మడి నర్సయ్య కూతురు ప్రొఫెసర్ అనురాధ, కృష్ణ పర వేశ్వర్ హివ్రాలే, డాక్టర్ నూర్జహాన్, వెంకటేశ్వర్‌రెడ్డి, నాగవరం బాల్‌రాం, డాక్టర్ రాంకిషన్, సమన్వయకర్తలు వనపట్ల సుబ్బయ్య, మోహన్, మద్దిలేటి, వహీద్‌ఖాన్, కాశన్న, దినకర్, నర్సిం హలెడ్డి, కాశీదాస్, రాజేశ్, విష్ణుమూర్తి, సత్తార్, నిరంజన్, భాస్కర్‌రావు కుటుంబ సభ్యులు వెంకటేవ్, చంద్రకళ, కవిత, ఫసియోద్దీన్, గౌస్ పాల్గొన్నారు.

నర్సయ్యను కలిసిన స్కైలాబ్

వెల్దండ, ఏప్రిల్ 5 : ఇల్లందు నియోజకవర్గం గెలు పొందిన మాజీఎమ్మెల్యే గుమ్మడినర్సయ్యను మండలకేంద్రానికి చెందిన ఉద్యమకారుడు కూన స్కైలాబ్ మర్యాదపూర్వకంగా కలిశారు. శనివారం జిల్లా కేంద్రంలో నర్సయ్యను కలి సిన స్కైలాబ్ తెలంగాణ ఉద్యమం నాటి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నట్లు తెలిపారు.

వైభవంగా సీతారాముల మాసకల్యాణం

మాస కల్యాణోత్సవంలో పాల్గొన్న భక్తులు

నేడు కల్యాణోత్సవం

చార కొండ, ఏప్రిల్ 5 : అపర భద్రాదిగా పేరుగాంచిన సిరుసనగండ్ల సీతారామచంద్రస్వామి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. ఉత్సవాల్లో భాగంగా శనివారం కల్యాణ మండపంలో సీతారామచంద్ర స్వామి మాసకల్యాణం వేదపండి తులు మంత్రోచ్చర ణల మధ్య వైభవంగా నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుంచి భక్తులు భారీగా మాసక ల్యాణం తిలకించేందుకు తరలివచ్చారు. మాస కల్యా ణోత్సవం లో రాష్ట్ర వ్యవసాయ కమిషన్ సభ్యుడు కేవీఎన్‌రెడ్డి, మాజీమంత్రి రాములు దంపతులతో పాటు ఆల యచైర్మన్ రామశర్మ, ఈ వో ఆంజనేయులు, తాసీల్దార్ సునిత, మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్ పండి తూవు, మాజీ జెడ్పీటీసీలు వెంక ట్ గౌడ్, భీముడునాయక్, భక్తులు, అర్చకులు తదితరులు పాల్గొన్నారు. ఆదివారం సీతారామచంద్రస్వామి కల్యా ణోత్సవం కార్య క్రమాన్ని నిర్వహించనున్నారు.ఉత్సవాలకు ఎక్సైజ్ శాఖ మంత్రిజూపల్లి కృష్ణారావు హాజరుకానున్నారు.

జ్ఞానసమాజ నిర్మాణమే లక్ష్యం

వెల్దండ, ఏప్రిల్ 5 : జ్ఞానసమాజ నిర్మాణమే లక్ష్యంగా స్పేరోస్ ఫౌండర్ చైర్మన్ డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ ముందుకు సాగుతున్నారని సీనియర్ స్పేరోస్ నాయకుడు నాగేశ్ అన్నారు. ఈ నెల13న తలకొండపల్లిలో నిర్వహిం చే భీమ్‌దీక్ష ముగిం పుభవాల్‌పోస్టర్‌ను శనివారం పెద్దాపూర్ గ్రామంలో వెంక టయ్య, ఎర్రయ్య ఆధ్వర్యంలో ఆవిష్కరిం చారు. ఈ సందర్భంగా నాగేష్ మాట్లాడుతూ.. మార్చి15న నేలకొండపల్లి లో ప్రారం భమైన భీమ్ దీ క్ష ఏప్రిల్ 13న తలకొండపల్లిలో ముగియనుందన్నారు. ప్రతి గ్రామం నుంచి భారీఎత్తున తరలిరావాలన్నారు. కార్య క్రమంలో పోలెరాజు, జంగిలినిరం జన్, హరికృష్ణ, బాబు, రాజు, కృష్ణయ్య ఉన్నారు.

విద్యార్థులకు బెల్టుల ప్రదానం

నాగర్‌కర్నూల్ రూరల్, ఏప్రిల్ 5 : తైక్వాండో అసోసియేషన్ ఆధ్వర్యంలో కలర్ బెల్ట్‌పరీక్షలు బిజినేపల్లి మండలంలో నిర్వహిం చారు. నాగర్‌కర్నూల్ విద్యార్థులు పాల్గొని జీతన్‌కుమార్‌గ్రీన్ బెల్ట్ ఎన్‌లెవన్ రెడ్ బెల్ట్, తనుశ్రీ గ్రీన్ బెల్ట్, అనన్య ఎల్లోబెల్ట్, రితిక్ ఎల్లోబెల్ట్, పి.రంజిత్ బ్లూవన్ సాధించారు. కార్యక్రమానికి రాష్ట్ర తైక్వాం డో అసోసియేషన్ కార్యదర్శి శ్రీహరి, అ సోసియేషన్ కార్యదర్శి శ్రీహరి మాస్టర్, జి ల్లా తైక్వాండో కార్యదర్శి శేఖర్ మాస్టర్, కోశాధికారి ఎన్.అశోక్ మాస్టర్, సీనియర్ కోచ్‌లు శ్రీనివాసులు చెట్టి, మారుతి, ధనలక్ష్మి,శ్రీను, భాస్కర్‌లు పాల్గొన్నారు.

కారు బోల్తా ..ఇద్దరికి గాయాలు

తిమ్మాజిపేట, ఏప్రిల్ 5 : మండలకేంద్రం సమీపంలోని ఇందిరానగర్ తండా వద్ద శనివారం కారు ప్రమాదవ శాత్తు బో ల్తా పడగా, దంపతులకు గాయాల య్యా యి. పోలీసులు తెలిపిన వివరాల మేరకు నాగర్‌కర్నూల్‌కు చెందిన హనీస్, భార్య తో కలిసి వెళ్తుండగా ప్రమాదవశాత్తు కారు అదుపుతప్పి బోల్తా పడింది. అక్కడ ఉన్న వారు కారులోంచి బయ టకు తీసి దవాఖానకు తరలించారు. స్వల్ప గాయాలయ్యాయని, ప్రస్తుతం మహబూబ్‌నగ్‌లో ఓ ప్రైవేట్ దవా ఖానలో చికిత్స పొందు తున్నట్లు తెలిపారు. ఘటనపై ఎలాంటి ఫిర్యాదు అందలేదని ఎస్సై నరేందర్‌రెడ్డి తెలిపారు.

యువవికాసంకు దరఖాస్తులు చేసుకోవాలి

నాగర్‌కర్నూల్ రూరల్, ఏప్రిల్ 5 : నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి కల్పించేందుకు రాజీవ్ యువ వికాసం పథకాన్ని జిల్లాలోని బీసీ, ఈబీసీ నిరు ద్యోగ యువతీ యువకులు వివిధరకాల వ్యాపారాలను నిర్వ హిం చకుని సద్వినియోగం చేసుకునేలా దర ఖాస్తులు చేసు కోహాలని జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి అలీఅఫ్సర్ శనివారం పత్రికాప్రక టనలో తెలిపారు. జనాభా ప్రాతిపదికన జిల్లా, మున్సిపాలి టీలు, మండలాలకు యూనిట్లు కేటాయిస్తారని రూ.50వేల ఖర్చయ్యే యూని ట్లకు ప్రభుత్వం వంద శాతం సబ్సిడీ ఇస్తుందన్నారు. బీసీ, ఈబీసీ కార్పొరేషన్ దర ఖాస్తుకు ఈనెల 14వతేదీ వరకు గడువు ఉందని తెలిపారు.

నేషనల్ యూత్ అవార్డు గ్రహీతను అభినందించిన కలెక్టర్

నాగర్‌కర్నూల్, ఏప్రిల్ 5 : నేషనల్ యూత్ అవార్డు గ్రహీత శివకుమార్‌ను శనివారం కలెక్టర్ సంతోష్ అభినందించారు. జిల్లాలోని కల్వకుర్తి పట్టణానికి చెందిన స్వామి వివేకానంద సేవా బృందం అధ్యక్షుడు శివకుమార్‌కు భారత ప్రభుత్వం, కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడా మంత్రిత్వశాఖ నేషనల్ యూత్ అవార్డును అందించింది. ఈమేరకు కలెక్టర్‌ను శివకుమార్‌ను అభినందిస్తూ సన్మానించారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

అర్జెంటుగా కావలెను
★అర్జెంటుగా సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. వసతి సౌకర్యం కలదు. మంచి జీతం కలదు. సంప్రదించండి: 9392663777, 9246663777.
NT-329238

ప్రకటన
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా వివారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777748

చారకొండలో బాబూ జగ్జీవన్‌రామ్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఎంపీడీవో

అచ్చంపేట మున్సిపల్ కార్యాలయంలో..

అచ్చంపేట ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో..

కొల్లాపూర్ పట్టణంలో ..

ఘనంగా జగ్జీవన్‌రామ్ జయంతి

- పాల్గొన్న ఎమ్మెల్యేలు, కలెక్టర్లు, ప్రజాప్రతినిధులు, అధికారులు
- జిల్లాలో వివిధ సంఘాల ఘన నివాళి

జిల్లాలో మాజీ ఉపప్రధాని బాబూ జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యాలయాల్లో, ప్రధానకూడల్లో ఆయన చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన అడుగుజాడల్లో నడవాలని వక్తలు పిలుపునిచ్చారు. పాత కలెక్టరేట్ కార్యాలయ ఆవరణలో ఎమ్మెల్యే రాజేశ్‌రెడ్డి, కలెక్టర్ బదావత్ సంతోష్, అదనపు కలెక్టర్ అమరేందర్, ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాల నివాళులర్పించారు.

- నెట్‌వర్క్, నమస్తే తెలంగాణ , ఏప్రిల్ 5

నాగర్‌కర్నూల్‌లో జగ్జీవన్‌రామ్ జయంతిలో మాట్లాడుతున్న కలెక్టర్ సంతోష్, తదితరులు

వంగూరు ఎంపీడీవో కార్యాలయంలో..

బల్మూరు: ర్యాలీకి వెళ్తున్న దండోరా నాయకులు

ఉప్పునుంతల: వెల్టూర్‌లో జగ్జీవన్‌రామ్ జయంతిలో పాల్గొన్న నాయకులు

కల్వకుర్తి : మార్చాలలో జగ్జీవన్‌రామ్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న యువజన సంఘం సభ్యులు

కోడేరులో ఆయా సంఘాల ఆధ్వర్యంలో..

పెద్దకొత్తపల్లిలో చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

ఊర్కొండలో జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

ఆర్థికసాయం అందజేత

వెల్దండ, ఏప్రిల్ 5 : మండలంలోని చెర్కూర్ గ్రామానికి చెందిన గంగపుత్ర బెస్త సంఘం యువత బాధిత కుటుంబానికి ఆర్థికసాయం అందజేశారు. గ్రామానికి చెందిన మహమూద్ ఫాతిమాబీ అనారోగ్యంతో శుక్రవారం మృతిచెందారు. దీంతో బాధిత కుటుం బాన్ని శనివారం సంఘం నాయకులు పరామర్శించి రూ.10వేలు అందజేశారు. కార్యక్రమంలో సందీప్ భిక్షపతి, శశికాంత్, భాస్కర్ పాల్గొన్నారు.

ప్రజాభిమానంతోనే ఉద్యోగికి గుర్తింపు

వెల్దండ, ఏప్రిల్ 5 : ప్రజా భిమానాలను చూర గొన్నప్పుడే ఏ ఉద్యోగికైన తగిన గుర్తింపు లభిస్తుందని తిమ్మినోనిపల్లి మాజీసర్పంచ్ రామచంద్రారెడ్డి, బీఆర్ఎస్ నాయకుడు గండి కోటిరాజు అన్నారు. తిమ్మినోనిపల్లి కార్యదర్శిగా విధులు నిర్వర్తిస్తున్న రాజేశ్వర్ ఉన్నత పదవి సాధించి వైదొలుగుతుండడంతో గ్రామస్తులు సన్మానించారు. కార్య క్రమంలో ప్రశాంత్‌రెడ్డి, శోభన్ బాబు, యాదవరెడ్డి, రాంచందర్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నాయకుల సంతాపం

కోడేరు, ఏప్రిల్ 5: మండలంలోని తీగలపల్లి మాజీ సర్పంచ్ వీరారెడ్డి అనారో గ్యంతో శనివారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు రఘువర్ధన్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రాజశేఖర్‌గౌడ్ శనివారం వీరారెడ్డి పార్థివ దేహంపై పూలమాల వేశారు. మాజీసర్పంచ్ శివారెడ్డి, విండోమాజీ డైరెక్టర్ జనార్దన్‌రెడ్డి ఉన్నారు.

డాక్టర్ పట్టా అందుకున్న హరిత

పెద్దకొత్తపల్లి, ఏప్రిల్ 5: మండలానికి చెందిన మాజీ సర్పంచ్ బీఆర్ఎస్ నాయకుడు జక్కుల నర్సింహ కుమార్తె హరిత శనివారం ఎస్వీఎస్ మెడికల్ కళాశాల నుంచి ఎంబీబీఎస్ పట్టా అందుకున్నారు. కష్టపడి చదివి డాక్టర్ పట్టా అందుకోవడంపై గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. తమ కుటుం బ నుంచి మొదటిసారి డాక్టర్ కావడంపై హరిత తల్లిదండ్రులు నర్సింహ, లక్ష్మి సంతోషం వ్యక్తం చేశారు.

బేడ బుడగ జంగం హక్కుల పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి ఎన్నిక

కొల్లాపూర్ రూరల్, ఏప్రిల్ 5: పట్టణానికి చెందిన నర్సింహ తెలంగాణ బేడబుడగ జంగం హక్కుల పోరాటసమితి రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నికైనట్లు రాష్ట్ర అధ్యక్షుడు మంతప్ప తెలిపారు. రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నికకు సహకరించిన జాతీయ వ్యవస్థాపక అధ్యక్షుడు మంతప్పకు నర్సింహ ధన్యవాదాలు తెపారు.

ఇసుక ట్రాక్టర్ పట్టివేత : కేసు నమోదు

వంగూరు, ఏప్రిల్ 5 : డిండిచింతపల్లి శివారులో దుందుబీ నుంచి ఇసుకను అక్రమంగా చింతపల్లికి చెందిన ట్రాక్టర్ తరలిస్తుండగా శనివారం తెల్లవారుజామున పోలీసులు పట్టుకొని స్టేషన్‌కు తరలించి కేసునమోదు చేసినట్లు ఎస్సై మహేందర్ తెలిపారు.

జాతరను విజయవంతం చేయాలి

చారకొండ, ఏప్రిల్ 5 : జ్యాతిరావుపులే, అంబేద్కర్, కాన్షీరాం మహా నీయుల జాతరను విజయంతం చేయాలని బీఎస్పీ జిల్లా ఇన్ చార్జ్ యోసేపు అన్నారు. శనివారం మండల కేంద్రంలో జాతరకు సంబంధించిన వాల్ పోస్టర్‌ను ఆవిష్కరిం చారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు రామన్న పాల్గొన్నారు.

దేశద్రోహులను కఠినంగా శిక్షించాలి

కల్వకుర్తి రూరల్, ఏప్రిల్ 5 : దేశ ప్రధానిని అసభ్యకరంగా తిడుతూ ర్యాలీ నిర్వ హించిన దేశద్రోహులను గుర్తించి కఠినంగా శిక్షిం చాలని కోరుతూ డీఎస్పీ వెంకటేశ్వర్లు కు పట్టణ బీజేపీ నాయకులు శనివారం డీఎస్పీ కార్యాలయంలో వినతిపత్రాన్ని అందజేశారు. శుక్రవారం పట్టణంలో ముస్లిం జేఏసీ ర్యాలీ నిర్వహిం చారు. కార్యక్రమంలో పట్టణాధ్యక్షుడు బాబిదేవ్‌తో తదితరులు ఉన్నారు.

ప్రతి పేదోడికి సన్నబియ్యం

- కలెక్టర్ బదావత్ సంతోష్



బిజినేపల్లిలో సహపంక్తి భోజనం చేసిన కలెక్టర్, ఎమ్మెల్యే

బిజినేపల్లి/ఉప్పునుంతల/కొల్లాపూర్/బల్మూరు/లింగాల/అమ్రాబాద్ ఏప్రిల్ 5 : ప్రతి పేదవాడి ఆకలి తీర్చేందుకే సన్నబియ్యం పంపిణీ చేస్తున్నామని కలెక్టర్ సంతోష్, ఎమ్మెల్యే రాజేశ్‌రెడ్డి అన్నారు. శనివారం బిజినేపల్లి మండలంలోని కీమ్యాతం డాలోగల పాఠశాలలో రేషన్ దుకాణ ద్వారా సన్నబియ్యంతో ఏర్పాటు చేసిన సహపంక్తి భోజనానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రభుత్వం తీసుకొచ్చిన సంక్షేమ పథకాల్లో సన్నబియ్యం ఒకటన్నారు. ఆర్థికంగా వెనుకబడిన కుటుం బాలకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. ఉప్పునుంతల మండలంలోని దేవదారికుంటతండాలో సన్నబియ్యం లబ్ధిదారులకు పంపిణీ చేశారు. కార్య క్రమంలో ఆర్ఐసీతారాం తదితరులు పాల్గొన్నారు. బల్మూరు మండలంలో తాసీల్దార్ శ్రీకాంత్, ఎంపీడీవో రాఘవులు ఆయా గ్రామాల్లో రేషన్ దుకాణాల్లో సన్న బియ్యం పంపిణీ చేశారు. లింగాల మండల కేంద్రంతో పాటు అంబట్‌పల్లి,సూర పుల్ గ్రామాల్లో సన్న బియ్యం పం పిణీని ప్రారంభించారు.

అమ్రాబాద్ మండలంలో సన్నబియ్యం పంపిణీ ప్రారంభిం చారు. తాసీల్దార్ శైలేంద్రకుమార్ మన్ననూర్, అమ్రాబాద్ ఆయా గ్రామాల్లో సన్నబియ్యం పంపిణీ చేశారు.

ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవాలి

కల్వకుర్తి రూరల్, ఏప్రిల్ 5 : ఉపాధిహామీ కూలీలు ఆదాయ సమపార్జనతో పాటుగా ఆరోగ్యాన్ని పరిర క్షించుకోవాలని రఘుపతిపేట పీహెచ్‌సీ హెల్త్ అసిస్టెంట్ మోహన్ కోరారు. శనివారం రఘుపతిపేట రామగిరి వద్ద పని చేస్తున్న కూలీలకు వైద్యసిబ్బంది ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. కార్య క్రమంలో ఆశ వర్కర్ షాహీన్ ఉన్నారు.

సురక్షిత తాగునీరందించడమే లక్ష్యం

ఊర్కొండ, ఏప్రిల్ 5 : సురక్షిత తాగునీరందించడమే లక్ష్యమని ఐక్యతఫౌండేషన్ చైర్మన్ రాఘవేందర్‌రెడ్డి అన్నారు. ఆంజనేయ స్వామి ఆలయంలో రూ.5లక్షలతో శుద్ధజలకేంద్రం ఏర్పాటుకు భూమిపూజ చేశారు. కార్యక్రమంలో చైర్మన్ సత్యనారాయణరెడ్డి, ఈవో సత్యచంద్రారెడ్డి పాల్గొన్నారు.

విగ్రహ ఏర్పాటుకు సహకరించాలి

ఉప్పునుంతల, ఏప్రిల్ 5 : మండలంలోని కొరటికల్‌లో అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని ప్రజాసంఘాల కులనిర్మాణ పోరాటసమితి, ప్రజాఫ్రంట్, నిర్వాసిత వ్యతిరేక పోరాట కమిటీ తరపున నాయకులు శనివారం విజ్ఞప్తి చేశారు.

సన్నబియ్యం అందేనా..?

కోడేరులో మూసివుంచిన రేషన్‌షాపు

- వారం రోజులు కావొస్తున్నా అందని రేషన్
- షాపులవద్దకు వచ్చి వెనుదిరిగి పోతున్న పేదలు
- ప్రజాప్రతినిధులొస్తేనే పంపిణీ ప్రారంభం

కోడేరు, ఏప్రిల్ 5 : మండలంలోని ఆయా గ్రామాల్లో సన్న బియ్యం కోసం పేదప్రజలు ఎదురు చూస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా పేదలకు సన్నబియ్యం పంపిణీ చేయాలని ఉగాది రోజు సీఎం రేవంత్‌రెడ్డి చేతులమీదుగా హుజురాబాద్‌లో ప్రారంభిం చారు. ఈనెల 1వ తేదీ నుంచి పంపిణీ ప్రారంభించారు. అంతటా సన్నబియ్యం పంపిణీ చేస్తున్నా కోడేరు మండలంలో మాత్రం వారంరోజులు కావొస్తున్నా నేటికీ సన్నబియ్యం పంపిణీకి మోక్షం లభించడం లేదు. దీంతో ప్రతిరోజూ లబ్ధిదారులు రేషన్‌దుకాణాల వద్దకు వచ్చి షాపులు మూతపడి ఉండటంతో చేసేది ఏమీ లేక వెనుదిరిగి వెళ్లి పోతున్నారు. రెక్కాడితేనే డొక్కాడని పేదలకు ప్రభుత్వం అందజేసే సన్న బియ్యం కోసం ప్రతి రోజూ రేషన్‌షాపులు ఎదుట పడిగాపులు కావొస్తున్నారు. ఆయా గ్రామాల రేషన్ డీలర్లను బియ్యం ఎప్పుడు ఇస్తారని అడిగితే రెవెన్యూ అధికారులు సమయం ఇస్తామన్నారు. అందుకే ఇవ్వడంలేదని సమాధానం చెబుతున్నారని ప్రజలు వాపో తున్నారు. అధికారులు వచ్చి ఇచ్చేవరకు తాము ఉపవాసం ఉండాలా అని కొందరు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కాగా చాలా గ్రామాల రేషన్‌దుకాణాలకు సన్న బియ్యం నేటికీ అందలేదని అందుకే అలస్యం అవుతున్నట్లు తెలుస్తున్నది. ఇదిలా ఉండగా ప్రతినెలా 1వతేదీనుంచి 15వతేదీ వరకే సరుకులు ఇస్తున్నారని, ఇంకా 10 రోజుల సమయమే మిగిలి ఉందని అందరికీ సన్న బియ్యం ఇవ్వటం ఎలా సాధ్యపడుతుందని వారు ప్రశ్నిస్తున్నారు. మరి కొందరికి కార్డుదారుల కోసం దర ఖాస్తులు చేసుకున్నా నేటికీ కార్డులు ఇవ్వలేదని తమకు ఎప్పుడు ఎలా బియ్యం ఇస్తారని సందేహ పడుతున్నారు. ఒకవేళ ఇస్తారా లేక ఇవ్వరా అంటూ దరఖాస్తుదారులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. మార్చి నెలనుంచి అర్హులైన ప్రతి ఒక్కరికీ కొత్తరేషన్‌కార్డులు ఇస్తామని ప్రకటించటంతో తాము అప్లికేషన్‌లు పెట్టుకున్నామని నెల రోజులు కావొస్తున్నా నేటికీ కొత్త రేషన్‌కార్డులు ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయమై స్థానిక తాసీల్దార్ విజయ్‌కుమార్‌ను వివరణ కోరగా మంత్రి జూపల్లి కృష్ణారావు చేతుల మీదుగా పంపిణీ చేయ డానికి సమయం ఇవ్వ లేదని మంత్రి గారు సమయం కోసం ఎదురు చూస్తున్నామని సమా ధానం ఇచ్చారు.

లబ్ధిదారులకు పంచింది అరకొరే

కల్వకుర్తి రూరల్, ఏప్రిల్ 5 : ప్రభుత్వం లబ్ధిదారుడికి ఆరు కిలోల సన్నబియ్యాన్ని అందిస్తామని ప్రచారాలకు ఆర్భాటాలకు మాత్రమే అన్నట్లుగా ఉంది. ప్రతిపేద ప్రజలు కడుపునిండా సన్న బియ్యంతో తినాలని స్టేజీల పైన ఇచ్చిన ప్రసంగాలు ఉత్తవి అన్నట్లుగా ఉన్నాయని విమర్శిస్తున్నారు. మండలంలోని మార్చాల గ్రామంలో 11నెంబర్ రేషన్ షాపులో 572 రేషన్ కార్డులుండగా మెత్తం109.5 క్వింటాళ్ల బియ్యం అవసరం ఉండగా 75 క్వింటాళ్ల రేషన్ బియ్యం సరఫరా చేయగా వాటిని లబ్ధిదారులకు పంచగా ఇంకా 40శాతానికి పైగా కార్డుదారులకు బియ్యం అందలేదు. స్టాక్ రాకపోవడంతో రేషన్‌షాపులు చుట్టూ తిరిగి నిరాశగా వెనుదిరుగుతున్నారు. ఎందుకు ప్రచారం చేస్తారో.. ఎందుకు తిప్పుతారో అంటూ రేషన్ షాపుల చుట్టూ తిరగలేక అవస్థలు పడుతున్నారు. గ్రామంలో రెండు రేషన్ షాపుల్లో ఇదే పరిస్థితి నెల కొందని లబ్ధిదారులు పేర్కొంటున్నారు.

మార్చాల రేషన్‌షాపు వద్ద స్టాక్‌లేని దృశ్యం

స్టాక్ లేకపోవడంతో వెనుదిరుగుతున్న మహిళలు